ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

పోటీలో తలపడుతున్న ఐనాపూర్-బొంరాస్‌పేట జట్లు

బొంరాస్‌పేట, జనవరి 14 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వాలీబాల్ జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. ఆదివారం బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి, అయినాపూర్, మంబాపూర్, పాలేపల్లి, కొడంగల్, రేగడిమైలారం, నాందార్‌పూర్, వికారాబాద్ జట్ల మధ్య పోటీలు నిర్వహించారు. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలు నిర్వహించి విజేత జట్టుకు రూ.15 వేలు బహుమతిగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేశ్‌రెడ్డి, అంజిలయ్య, కుర్మయ్య, విజయకుమార్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

టీషర్టులను అందజేస్తున్న బొలుసాని శ్రీధర్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 14 : యువత క్రీడల్లో రాణించాలని రైస్‌మిల్లర్ల అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్టులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. క్రీడలతో స్నేహభావం అలవడుతుందని తెలిపారు. చిన్నతనం నుంచి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, కడుమూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు కలిసికట్టుగా పని చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 14: పద్మశాలీలు ఆర్థికం, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అందరు కలిసికట్టుగా పని చేయాలని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం పద్మశాలి సంఘం నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి కృష్ణ , కోశాధికారి బండారి శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ బండారి వేణుగోపాల్, రాజేంద్రనగర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు సత్తయ్య, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాశీగారి యాదగిరి, రంగారెడ్డి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు

- శంషాబాద్ రూరల్ సీఐ శ్రీనాథ్

నేరాల నియంత్రణపై ప్రచారం చేస్తున్న సీఐ శ్రీనాథ్, తదితరులు

శంషాబాద్ రూరల్, జనవరి 14: నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు శంషాబాద్ రూరల్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆటోల ద్వారా నేరాల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సంక్రాంతి పండుగకు ఊర్లోకు వెళ్ల వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నేరాలు జరగకుండా గస్తీ పెంచుతామని, వారం రోజుల పాటు పోలీసులు నేరాలు నియంత్రణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైనా మాంజాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

మాదన్నపేట, జనవరి 14: నిషేధిత చైనా మాంజాలను అమ్ముతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌బాబానగర్ ఓమర్ కాలనీకు చెందిన సమీర్ అక్రమంగా చైనా మాంజాలను విక్రయిస్తున్నాడని సమాచారం తెలియడంతో అతని వద్ద నుంచి చైనా మాంజాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులకు సవాల్‌గా ట్రాఫిక్

- తాండూరు పట్టణంలో నిత్యం వేలాదిగా వాహనాల రాకపోకలు
- నిత్యం జరుగుతున్న ప్రమాదాలు
- సిగ్నల్ వ్యవస్థ సరిగా లేక అవస్థలు
- జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని స్థానికుల వినతి

శివాజీచౌక్‌లో వృథాగా దర్శనమిస్తున్న సిగ్నల్ వ్యవస్థ

తాండూరు రూరల్, జనవరి 14 : తాండూరులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జఠిలమవుతున్నది. పట్టణంతోపాటు సరిహద్దుల్లో ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రయాణికులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పోలీసులు నివారణ చర్యలు తీసుకుంటునప్పటికీ ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య పోలీసులకు పెను సవాలుగా మారింది. వ్యాపార, వాణిజ్య కేంద్రంగా తాండూరు విరాజిల్లుతుండడంతో నిత్యం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తాండూరు ప్రాంతంలో నాపరాయి పరిశ్రమలు, సుద్ద వ్యాపారం తోపాటు చుట్టుపక్కల సిమెంట్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయి. తాండూరు మండలంలో సీసీఐ, పెన్నా, ఐసీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీల తోపాటు తెలంగాణ సరిహద్దులో వికాట్ సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ, చెట్టినాడు సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఆయా ఫ్యాక్టరీలకు నిత్యం మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి బొగ్గు, యాష్‌తోపాటు ఇతర సామగ్రి వస్తున్నది. అంతేకాకుండా ఈ ప్రాంతం నుంచి సిమెంట్ లోడ్‌తో భారీ ట్యాంకర్లు, లారీలు రాకపోకలు సాగిస్తాయి. వీటికితోడు స్థానికంగా నాపరాయి, సుద్ద వ్యాపారం కోసం కూడా పలు రాష్ట్రాల నుంచి భారీగా వాహనాలు వస్తూ, పోతూ ఉంటాయి. ఈ వాహనాలన్నీ తాండూరు పట్టణంలో నుంచి రాకపోకలు సాగిస్తాయి. వీటి కారణంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగింది. పోలీసులు నివారణ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఏదో ఒక చోట సమస్య తలెత్తుతూనే ఉంది. ఇటీవల పట్టణంలోని చిలుక వాగు సమీపంలో ఓ సిమెంట్ లోడ్ లారీ ఏకంగా ఓ దుకాణంలోకి దూసుకెళ్లగా.. బైక్‌లు దెబ్బతిన్నాయి. అలాగే హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఓ బైక్‌ను ఓ లారీ ఢీకొట్టింది. స్కూల్ వేళల్లో ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 5 గంటల వరకు పట్టణం వెలు పలనే భారీ వాహనాలను ఆపేస్తున్నారు. దీం తో విద్యార్థులకు ఇబ్బందులు తగ్గాయి.

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

పట్టణంలో శివాజీచౌక్, ఇందిరాచౌక్, బస్టాండ్ ఏరియాల్లో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతున్నది. ఈ విషయమై మున్సిపల్‌తోపాటు పోలీసు శాఖ చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది. పట్టణంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసినా మౌలిక సదుపాయాలు కల్పించలేదు. రోడ్లపై జీబ్రా క్రాసింగ్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో అక్కడక్కడ నో పార్కింగ్ బోర్డు లు ఏర్పాటు చేశారు. రోడ్లపై సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇందిరా చౌక్ నుంచి రైల్వే స్టేషన్ మార్గంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. ఉదయం, సాయంత్రం జనాలతో కిక్కిరిసిపోతుంది. రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

కొడంగల్ :అక్షింతలకు పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్, యువకులు

మర్పల్లి : పంచలింగాల్‌లో అక్షింతల ఊరేగింపు..

కొడంగల్, జనవరి 14: అయోధ్యలో ఈ నెల 22న రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అయోధ్యరాముడి అక్షింతలు గ్రామ గ్రామానికి చేరుకున్నాయి. ఇందులో భాగంగా మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చేరుకున్న అక్షింతలకు ఆంజనేయస్వామి ఆలయం లో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కరాటే మాస్టర్ శ్రీనివాస్‌తో పాటు యువకులు పాల్గొన్నారు.

పంచలింగాల్‌లో..

మర్పల్లి : అయోధ్య భవ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని పంచలింగాల్ గ్రామంలో వితరణ చేసినట్లు హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం ఆంజనేయ స్వామి ఆలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు.

హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..

కులకచర్ల : మండల పరిధిలోని లాల్‌సింగ్‌తండా, సోమ్లనాయక్‌తండా, కుస్మసముద్రం చెరువుముందలితండా, గోరిగడ్డతండా, అంతారం చెరువుముందలితండా, టేకుల తండా, ఎత్తుకాల్వ తండాల్లో ఆదివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు కాంగారి ఆంజనేయులు, గుండుమల్ల చందు, రాజేందర్‌నాయక్, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



కులకచర్ల: ఎత్తుకాల్వ తండాలో..

గ్రామాల్లో ఘనంగా భోగి పండుగ

భోగి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 14 : పరిగి పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంటిముందు అందమైన ముగ్గులు వేసి పలువురు పాలు పొంగించారు. చిన్నారులకు భోగిపండ్లు పోశారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి భోగి పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలి

పూడూరు : ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామంలో గ్రామదేవత ఉత్సవాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, న్యాయవాది ఆనందం, సర్పంచ్ శ్యామ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు దైవ భక్తిని అలవర్చుకోవాలని సూచించారు. పూజల అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, శంకరాచారి,సురేశ్, బందయ్య, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మతల్లి ఉత్సవాల్లో ..

దోమ : మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామంలోని మైసమ్మతల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు

పెద్దేముల్ : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

పెద్దేముల్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని బుద్దారం గ్రామ యువకులు స్థానిక హనుమాన్ మందిర సమీపంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అశోక్, శేఖర్, శివకుమార్, నరేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు చైతన్యనగర్‌లో 'పీఎం జన్‌మన్'

పెద్దేముల్, జనవరి 14 : చెంచుల ఆర్థిక, సామాజిక జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం జన్‌మన్' కార్యక్రమాన్ని చైతన్యనగర్‌లో నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు జిల్లా గిరిజన సంక్షే మ శాఖ అధికారి కోటాజీ తెలిపారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని చైతన్యనగర్‌లో సోమవారం ఉదయం 10.45 నుంచి పీఎం జన్‌మన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాని కి ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతామహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెంచు ప్రజలను ఉద్దేశించి గ్రామంలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో లైవ్‌లో మాట్లాడుతారన్నారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చైతన్యనగర్ గ్రామస్తులతో మాట్లాడి వారికి పీఎం జన్‌మన్‌లో భాగంగా కల్పించిన వివిధ రకాల కనీస మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకొని వారికి ఆధార్‌కార్డులు, కులధృవీకరణ పత్రాలు, జన్‌ధన్ అకౌంట్‌పాసు బుక్‌లు, విద్యుత్‌మీటర్ బుక్‌లు, బ్యాంకు అకౌంట్‌పాసుబుక్‌లు, పీఎం కిసాన్ క్రెడిట్ కా ర్డులు, ఆయుష్మాన్ కార్డులను అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప, డీటీ మహేశ్‌కుమార్, ఎంపీవో షేక్ సుష్మా, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, సర్పంచ్ పి.లలిత ఉన్నారు.

కొత్తపేట యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తపేట యాదవ సంఘం భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తదితరులు

ఎల్బీనగర్, జనవరి 14 : కొత్తపేట యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా ఆదివారం ఆవిష్కరించారు. కొత్తపేట యాదవ సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు కొత్తపేట కార్పొరేటర్ ఎన్. పవన్‌కుమార్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, జోగిపర్తి వెంకటేశ్ గుప్త, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు తోట కృష్ణ యాదవ్, ప్రతినిధులు తోట సురేశ్‌యాదవ్, తోట మధుయాదవ్, తోట శ్రీనివాస్‌యాదవ్, జి.అశోక్ యాదవ్, కె. శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

సైదాబాద్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆస్మాన్‌ఘడ్ గాంధీ నగర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేసి ప్రతిభను చాటిన మహిళలకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, స్థానిక డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల వెంకన్న సన్నిధిలో ధ్యాచారం మండలి సభ్యుల సంకీర్తనలు

తిరుమల తిరుపతి ఆలయ సన్నిధిలో వికారాబాద్ భజన మండలి సభ్యులు

వికారాబాద్, జనవరి14 : తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తనం చేయడం పూర్వజన్మ పుణ్యఫలమని హనుమాన్ భజన మండలి సభ్యులు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థాన సన్నిధిలో శనివారం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం వికారాబాద్ మండలం ధ్యాచారం గ్రామ హనుమాన్ భజన మండలి సభ్యులు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో అనేక సంకీర్తనలు పాడారు. స్వామి వారి సేవలో పాత్రులయ్యారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పట్లోళ్ల శంకరప్ప, బోయిని నర్సింహులు, ప్రభులింగం, పాపయ్య, నర్సింహులు, అనంతయ్య, పి శంకరప్ప, లక్ష్మయ్య, రాములు, శేఖర్, మహేందర్, అనిల్, మనోజ్ తదితరులు ఉన్నారు.

ఇద్దరు మట్కారాయుళ్ల అరెస్టు

వికారాబాద్, జనవరి 14 : మట్కా ఆడుతున్న వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి వికారాబాద్ పట్టణంలో అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్సై ప్రశాంత్ వర్ధన్ బృందం ఇద్దరు వ్యక్తులు మొబైల్‌లో ఆన్‌లైన్‌లో మట్కా ఆడుతున్నారని నిర్ధారించుకు ని వారి వివరాలు తెలుసుకున్నారు. ఒకరు ధన్నారం గ్రామానికి చెందిన లాల్ మ హ్మద్, మరొకరు శివారెడ్డిపేటకు చెందిన అబ్దుల్ జబ్బార్ అని గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.9,960 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహ నాన్ని సీజ్ చేశారు. పట్టణ పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీమతి ఉమ్మె సల్మా భర్త శ్రీ మొహమ్మద్ నిసార్ అహ్మద్, నివాసం: కిస్మత్‌పూర్, రంగారెడ్డి, తెలంగాణ గారు బాకారం జాగీర్ గ్రామం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి, తెలంగాణలోని దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిని దాని యజమానుల నుండి కొనుగోలు చేస్తున్నారు.
1. యజమాని: శ్రీ భాయగారి లింగమయ్య తండ్రి శ్రీ భాయగారి నర్సయ్య, **సర్వే నం.** 34/2 (0.09 ఎకరాలు) మరియు **సర్వే నం.** 35/2 (0.04 ఎకరాలు), **బాకారం జాగీర్ గ్రామం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి, తెలంగాణలో** ఉన్నది.
2. యజమాని: శ్రీ గొంగళ్ల రితేష్ రెడ్డి తండ్రి శ్రీ గొంగళ్ల మాధవ రెడ్డి, **సర్వే నం.** 34/1 (0.09 ఎకరాలు) మరియు **సర్వే నం.** 35/1 (0.04 ఎకరాలు), **బాకారం జాగీర్ గ్రామం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి తెలంగాణలో** ఉన్నది.
3. యజమానులు: i) శ్రీమతి పి. నర్సమ్మ భర్త శ్రీ పి. చంద్రయ్య, ii) శ్రీ పెద్దిటి ఆంజనేయులు తండ్రి శ్రీ పి. చంద్రయ్య, iii) శ్రీ పెద్దిటి శివకుమార్ తండ్రి శ్రీ పి. చంద్రయ్య, **సర్వే నం.** 36 (0.12 ఎకరాలు), **బాకారం జాగీర్ గ్రామం, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి, తెలంగాణలో** ఉన్నది.
పైన ఉద్దేశించబడిన విక్రయ లావాదేవికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, క్లెయిములు, ప్రయోజనాలు, వివాదాలు కలిగిన ఎవరైనా, అతను/ఆమె/వారు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా అతని/ఆమె/వారి అభ్యంతరాలు/ క్లెయిములు/ వివాదాల వివరాలను నిరూపిస్తూ డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారుని సంప్రదించవచ్చు, లేనిచో, నా క్లయింటు సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఏ విధమైన మూడవ పార్టీ క్లెయిములు/ అభ్యంతరాలు/ వివాదాలు లేవని భావించి పైన తెలిపిన యజమానులతో విక్రయ లావాదేవి పూర్తిచేసుకునేందుకు ముందుకు సాగుతారు మరియు ఆ తర్వాత ఎట్టి క్లెయిములు/అభ్యంతరాలు/ వివాదాలు స్వీకరించబడవు.
సం/- సానోబెర్ ఉల్లా ఖాన్, న్యాయవాది
G1, శ్రీ గౌరి అపార్ట్‌మెంట్, హిమాయత్‌నగర్, హైదరాబాద్.
సెల్ నం. 9515267175, 7680969340
& 9989231567.
ఇ-మెయిల్: sanoberullakhan@yahoo.com

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ధారూరు, జనవరి 14 : ఐదుగురు పేకాట రాయుళ్లను టాస్క్‌ఫోర్స్, ధారూరు పోలీసులు పట్టుకున్నారు. ధారూరు మండలం గట్టెపల్లి గ్రామ శివారులో జాకీర్, కన్నయ్య, రవి, సంగమేశ్, మరో వ్యక్తితో కలిసి పేకాట ఆడుతున్నారు. వీరందరు ధారూరు మండల కేంద్రానికి చెందిన వారిగా గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.6,500ల నగదు సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లో చేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



ఆర్కేపురం, జనవరి 14 : మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యత అని, పండగలను నిర్వహించుకుంటూనే వాటి అవశ్యకతను ముందు తరాలవారికి వివరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్.ఆర్.కె.పురం మహిళామండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ, సెక్రటరీ రాధ అన్నారు. ఆదివారం కాలనీ పార్కులో మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేశారు. బసవన్న విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి మంటలు వేశారు.

పాత పంటల జాతరకు తరలిన టీవీవీ నాయకులు



డీడీఎస్ ప్రతినిధులతో టీవీవీ నాయకులు

బొంరాస్‌పేట, జనవరి 14 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే పాత పంటల జాతర ప్రదర్శనకు తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, గౌరారం గోపాల్, కవయిత్రి మొల్ల కళావేదిక వెంకట్ తదితరులు తరలి వెళ్లారు. డీడీఎస్ డైరెక్టర్ రుక్మిణి, ప్రతినిధులు చంద్రవ్వ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల ప్రదర్శన, కోలాటం కార్యక్రమాలను, పాత పంటలను తిలకించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వెంకట్ వంశరాజ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.